

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

8 పేజీలు | సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com



మతోన్మద బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్ కుమార్
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మతోన్మాదంపై సమావేశం

3లో...



ఎన్నికలను బహిష్కరిస్తున్నాం..

- భగవాన్‌పూర్ గ్రామస్తుల సంచలన నిర్ణయం
- ఓట్ల కోసం మా ఊరికి రావద్దని ఫ్లెక్సీ ఏర్పాటు
- సమస్యలు పరిష్కరిస్తేనే అడుగు పెట్టాలని తీర్మాణం

8లో...

హస్తం శ్రేణుల్లో ఉత్సాహం..!

- భరోసా నింపిన ప్రియాంకగాంధీ పర్యటన
- అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలుకు హామీ
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఖానాపూర్, ఆసిఫాబాద్ సభలకు వెల్లువెత్తిన జన సందోహం


నవతెలంగాణ- ఖానాపూర్‌టౌన్, ఆసిఫాబాద్

కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ ఉమ్మడి జిల్లా పర్యటన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం తీసుకొచ్చింది. ఎన్నికల్లో విజయంపై భరోసా నింపింది. ఆదివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంతో పాటు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరీ సభలు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఆశిస్తున్న కాంగ్రెస్‌కు తాజాగా ప్రియాంకగాంధీ సభ మరింత ఊపునిచ్చినట్లయిందని జనాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే జనాలు వివిధ ప్రాంతాల నుంచి తండోపతండాలుగా తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఖానాపూర్ మధ్యాహ్నం 12గంటలకు..ఆసిఫాబాద్‌లో మధ్యాహ్నం 1.30గంటలకు ప్రారంభమైన ఈ సభలకు ముఖ్య అతిథిగా ప్రియాంకగాంధీ హాజరుకావడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ముఖ్య నాయకులతో పాటు ఖానాపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా జనాలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రియాంకగాంధీ ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శిస్తున్న సమయంలో జనం చప్పట్లు కొడుతూ ఉత్సాహం ప్రదర్శించారు. జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. ఖానాపూర్, నిర్మల్, ఆసిఫాబాద్, సిర్పూర్ అభ్యర్థులు వెడ్మ బొజ్జు, శ్రీహరిరావు, శ్యాంనాయక్, రావి శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తిచేశారు. ఈ సభలో కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై భరోసా..!

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రియాంకగాంధీ పిలుపునిచ్చారు. ఈ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అన్యాయానికి గురైందని..దేశంలో మోదీ..రాష్ట్రంలో కేసీఆర్ చేతుల్లోంచి అధికారాన్ని దూరం చేయాలని సూచించారు. అప్పుడే దేశం..రాష్ట్రం బాగుపడుతుందని వివరించడంతో ఆ పార్టీ శ్రేణులు చప్పట్లతో హోరెత్తించారు. అధికారం రాగానే కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలతో పాటు ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని భరోసానివ్వడంతో సభికులతో పాటు ఆ పార్టీ కార్యకర్తలు, ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మరోపక్క ఉమ్మడి జిల్లాలోని పలు

మిగతా..2లో...



సభలో మాట్లాడుతున్న ప్రియాంక గాంధీ, పక్కన ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు

గిరిజన సమస్యలను సీఎం పట్టించుకోలేదు

వెడ్మ బొజ్జు, ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి



గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు అన్నారు.పోడు భూములను పరిష్కరిస్తామని 2018 ఎన్నికల్లో హామీనిచ్చి ఇప్పటి వరకు ఆ సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోడు పట్టాలిస్తే సీఎం కేసీఆర్ వాటిని లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. గిరిజనుల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకుంటున్న కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. కుమురంభీంను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలను ఓడించాలి

నవతెలంగాణ-నిర్మల్

కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం,లను ఓడించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడున్నర లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగుతున్నారని అన్నారు. వివిధ రంగాల్లో కోటి 20 లక్షల మంది, ప్రయివేట్ సంస్థల్లో పనిచేస్తూ ఏమాత్రం ఉద్యోగ భద్రత లేకుండా ఉపాధికి గ్యారంటీలు లేకుండా, ఉద్యోగం ఎప్పుడు ఉంటదో ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ జీవితాలు కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికవర్గంలో అభద్రతతో జీవిస్తున్నారని అన్నారు. అందుకే రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్‌ను ఓడగొట్టాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుల, మత ఉన్మాదంతో 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మిక వర్గం, దేశంలో ఉన్న రెండు కోట్ల

మిగతా..2లో...



బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించాలి

నవతెలంగాణ-నార్నూర్

రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను మూడో సారి ప్రజలు గెలిపించాలని అన్నాభావు సాఠే మనుమడు, మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సచిన్ సాఠే కోరారు. ఆదివారం గాదిగూడ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి అభ్యర్థి కోవ లక్ష్మీ తరపున ప్రచారం నిర్వహించారు. ముందుగా అన్నాభావు సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ పథకాలు, అభివృద్ధిని తెలియజేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు మూడోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నాభావు సాఠే అసోసియేషన్ జిల్లా నాయకులు ఉదవ్ కాంబ్లే, ఎంపీపీ అడ చంద్రకళ రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ రూపావతి జ్ఞానోబా పుష్కర్, ఫ్యాక్స్ ఇన్‌ఛార్జి చైర్మెన్ ఆడే సురేష్, డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, అన్నాభావు సాఠే అసోసియేషన్ మండల అధ్యక్షుడు మహేందర్, పార్టీ నాయకులు సయ్యద్ ఖాసీం, దాదే అలీ, సుభాష్ రాథోడ్, సుల్తాన్ ఖాన్, రాథోడ్ శివాజీ పాల్గొన్నారు.



c m y k

అర్లి గ్రామంలో జోగు రామన్న ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని అర్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే జోగు రామన్న ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోతో పాటు చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన పదేండ్ల కాలంలో అనేక అభివృద్ధి చేశామన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరిన్నీ పథకాలను అమలు చేస్తామన్నారు. గ్రామాలకు వచ్చి మాయమాటలు చెప్పే బీజేపీ, కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని కోరారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ధరలు పెంచిందని, గతంలో పాలించిన కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఆశీర్వాదిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేష్, సర్పంచ్ ఐటీ వినోద్, నాయకులు కుమ్ర రాజు, ఆరె నరేష్, పోచన్న, బుచ్చన్న పాల్గొన్నారు.

నేడు డీఈఓ కార్యాలయ ముట్టడి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యాసంస్థల్లో రాజకీయాలకు సంబంధించిన సమావేశాలను నిర్వహించడాన్ని ఖండిస్తు సోమవారం డీఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేపడుతున్నామని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాంద-టి బైపాస్ దగ్గర గల ఓక్‌లే పాఠశాలలో ఆదివారం రాజకీయ పరంగా సమావేశాన్ని నిర్వహించారన్నారు. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో సమావేశాలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారి పనితీరు, చూసి చూడనట్టు వ్యవహరించడం విడ్డురంగా ఉందన్నారు. దీనికి నిరసన సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని విద్యార్థులతో కలిసి ముట్టడిస్తామని తెలిపారు.

27న విశారదన్ మహరాజ్ పర్యటన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ధర్మసమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహరాజ్ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఈనెల 27న పర్యటించనున్నట్లు ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గణేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉదయం 10గంటల నుంచి 11.30 వరకు, బోథ్ అభ్యర్థి కోసం ఇచ్చోడ మండల కేంద్రంలో మధ్యాహ్నం 1 నుంచి 2. 30గంటల వరకు, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు రోడ్ షో ఉంటుందని తెలిపారు.

ఊరూరా వివిధ పార్టీల ప్రచారం

నార్నూర్ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం ఉమ్మడి మండలంలో ఊరూరా రాజకీయ పార్టీల ప్రచారం జోరుగా సాగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. తమ తమ మేనిఫెస్టో హామీలను వివరిస్తూ ప్రజలకు కలుస్తూ గ్రామాల్లో పర్యటించారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉక్కు మహిళా, భారతదేశ తొలి మహిళా ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ 102వ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ వ్యాప్తంగా ఆమె అందించిన సేవలను స్మరించుకున్నారు. మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేశారని నాయకులు కొనియాడారు. బడుగు, బలహీనవర్గాలు, పేదలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ షెడ్మకి ఆనంద్ రావు, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ వెంకటేష్, మావల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, షేక్ అబీబ్, షేక్ ఫిరోజ్, రాథోడ్ వికాస్ పాల్గొన్నారు.

బీసీలపై వెల్మలదే ఆదిపత్యం

- 70 ఏండ్ల చరిత్రలో రెండేసార్లు ఎమ్మెల్యే అవకాశం
- అగ్రవర్ణాల కంచుకోటగా మంచిర్యాల నియోజకవర్గం
- ఈ సారి వెల్మలకే టికెట్ల కేటాయించిన ప్రధాన పార్టీలు
- తొక్కిపెట్టే ధోరణిలో అగ్రవర్ణాల ఎమ్మెల్యేలు

మంచిర్యాల నియోజకవర్గంలో 97 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారు. నియోజకవర్గం ఏర్పాటై 70 ఏండ్లు దాటినా ఇప్పటి వరకు రెండు సార్లు మాత్రమే బీసీలు ఎమ్మెల్యేలు అయ్యారు. అగ్రవర్ణాలు వెల్మ, రెడ్డీ లే ఆధిపత్యం చలయిస్తున్నారు. బీసీ ఓటర్లు 65 శాతం ఉన్నా.. అందులో పోటీ చేసే అర్హత, స్తోమత ఉన్న వారు ఉన్నప్పటికీ ప్రధాన పార్టీలు అగ్రవర్ణాలకే టికెట్ల ఇస్తున్నాయి. ఈ సారి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ముగ్గురు వెల్మ సామాజిక వర్గానికి చెందిన వారే పోటీలో ఉన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం కొందరు ఇతర పార్టీల నుండి, ఇండిపెండెంట్‌గా బరిలో నిలవనున్నారు.

నవతెలంగాణ-హాజీపూర్

మంచిర్యాల శాసనసభ నియోజకవర్గం వెల్మలకు కంచుకోటగా ఏర్పడింది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు లక్షెట్టిపేట నియోజకవర్గంలో మొదటి నుంచీ అగ్రవర్ణాలకు అధికారం దక్కింది. కార్మిక, కర్షక ఓటర్లు ఎక్కువగా ఉన్నా రాజకీయ ప్రస్థానం అలాగే కొన సాగుతోంది. లక్షెట్టిపేట నియోజకవర్గం 1952లో ఆవిర్భవించింది. ఇప్పటి వరకు 16 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వెల్మ సామాజిక వర్గం నేతలే ఎక్కువ కాలం పాలించారు. 1952లో ద్విసభ్య నియోజకవర్గం కాగా.. సోషలిస్ట్ పార్టీ ప్రభావం ఉన్న రోజుల్లో ఆ పార్టీ తరపున కోదాటి రాజమల్లు, విశ్వనాథం ఒకే పర్యాయం శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మంచిర్యాల నియోజకవర్గంగా ఆవిర్భవించింది. మొదటి ఎమ్మెల్యేగా గడ్డం అరవిందరెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎన్నిక య్యారు. 2010 ఉపఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. 2014 సాధారణ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ నుంచి నడిపెల్లి దివాకర్ రావు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ప్రతి సారి ఎన్నికల్లో విలక్షణ తీర్పు

నియోజకవర్గ ప్రజలు ప్రతి ఎన్నికల్లో విలక్షణమైన తీర్పునిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే లేకపోవడం గమనార్హం. ఇప్పటివరకు జీవీ.పితాంబర్రావు, జీవీ.సుధాకర్రావు, జేవీ.నర్సింగరావు, దివాకర్రావు వరుసగా రెండేసి సార్లు ఎన్నికైనా మూడోసారి ఎన్నికై హ్యాట్రిక్ కొట్టే అవకాశం దక్కలేదు.

కార్మికులు, కర్షకులే అధికం

మంచిర్యాల నియోజకవర్గానికి తూర్పున సింగరేణి కార్మిక క్షేత్రం, పశ్చిమాన వ్యవసాయ క్షేత్రం ఉండగా, మధ్యలో మంచిర్యాల విద్య, వైద్య, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఏ ఎన్నికల్లో అయినా సింగరేణి క్షేత్రంలోని కార్మికులే నేతల రాతలు మారుస్తున్నారు. 10 వేల వరకు సింగరేణి కార్మిక కుటుంబాలు ఉండగా దాదాపు 45 వేలకుపైగా ఓటర్లు ఉంటారు. బీసీ ఓటు కీలకంగా ఉన్నా చట్టసభకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కడం లేదు. 2.65 లక్షలపైగా ఓటర్లు ఉండగా ఇందులో దాదాపు రెండు లక్షల వరకు బీసీ ఓటర్లు ఉంటారు.

నియోజకవర్గ స్వరూపం

నియోజకవర్గంలో మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలు, హాజీపూర్, దండేపల్లి మండలాలు ఉన్నాయి. 2,64,515 మంది ఓటర్లు ఉన్నారు. పెరిక ఓటర్ల ప్రాతినిధ్యం అధికంగా ఉండగా ఆ తర్వాత వరుస లో మున్నూరు కాపు, యాదవ, ఎస్సీ, ఎస్టీలు, ముస్లిం మైనారిటీ, బెస్త, వైశ్య, పద్మశాలి, రెడ్డి, వెల్మ, ఎల్లాపు ఇతర కులాలు వారు ఉంటారు.

బీసీల కోటలో వెల్మల పెత్తనం ఏంది

దొమ్మటి రవి, ఏఐఎఫ్‌బీ మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి..

65 శాతం జనాభా వున్న మంచిర్యాల నియోజకవర్గంలో ఏళ్ల కాలంగా అగ్రవర్ణాలే ఆధిపత్యం చలాయిస్తున్నాయి. 70 ఏళ్ల చరిత్ర ఉన్న నియోజవర్గం రెండు సార్లు మాత్రమే బీసీలకు ప్రాతినిధ్యం దక్కింది. ఇప్పుడున్న ప్రధాన పార్టీలన్నీ డబ్బులకు అమ్ముడుపోయాయి అగ్రవర్ణాలకు టికెట్ల కేటాయిస్తున్నాయి. బీసీలలో ఎంతో మంది ఉన్నత విద్యావంతులు వున్నారు. కేవలం డబ్బు లేకపోవడంతోనే కంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీలు టికెట్ల కేటాయిస్త లేవు. ఈ సారైనా ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీలను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నరు.

లక్షెట్టిపేట ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు...

ఎమ్మెల్యే	పదవీ కాలం	పార్టీ
విశ్వనాథరావు, కోదాటి రాజమల్లు	1952-57	సోషలిస్టు
జీవీ. పితాంబర్‌రావు	1957-62	కాంగ్రెస్
జీవీ. పితాంబర్‌రావు	1962-67	స్వతంత్ర
జీవీ. నర్సింగారావు	1967-72	కాంగ్రెస్
జీవీ. నర్సింగారావు	1972-73	కాంగ్రెస్
కేవీ. కిషన్‌రావు (ఉప ఎన్నిక)	1973-77	కాంగ్రెస్
చుంచు లక్ష్మయ్య	1977-83	జనతా
ఎం.మురళీమనోహర్‌రావు	1983-85	టీడీపీ
జీవీ.సుధాకర్‌రావు (ఉప ఎన్నిక)	1985-89	స్వతంత్ర
జీవీ.సుధాకర్‌రావు	1989-94	కాంగ్రెస్
గోనె హన్మంతరావు	1994-99	టీడీపీ
నడిపెల్లి దావాకర్‌రావు	1999-04	కాంగ్రెస్
నడిపెల్లి దావాకర్‌రావు	2004-09	కాంగ్రెస్
మంచిర్యాల నియోజకవర్గంలో...		
గడ్డం అరవిందరెడ్డి	2009-10	టీఆర్ఎస్
గడ్డం అరవిందరెడ్డి (ఉపెన్నిక)	2010-14	టీఆర్ఎస్
నడిపెల్లి దావాకర్‌రావు	2014-18	టీఆర్ఎస్
నడిపెల్లి దావాకర్‌రావు	2018-23	బీఆర్ఎస్

స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవ్‌రెడ్డిపై ఫిర్యాదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలు, ఎన్నికల మేనిఫెస్టోను కాపీ కొట్టి ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవ్‌రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని టీపీసీసీ కోఆర్డినేటర్ కే. వెంకటేష్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, అసెంబ్లీ అబ్జర్వర్ మున్నా అబ్బాస్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్రవంతికి ఇదే విషయమై ఫిర్యాదు చేశారు. మేనిఫెస్టో ద్వారా సాధారణ ప్రజలను, ఓటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారని, ఇది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బలపర్చిన కంది శ్రీనివాస్ రెడ్డికి నష్టం చేకూర్చే విధంగా ఉన్నందన్నారు. దీన్ని పరిశీలించి, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలను ఓడించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీ ఉద్యోగుల్ని భర్తీ చేయకపోగా, 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా మార్చి పెట్టుబడుదారులకు ధనవంతులకి ఉడిగం చేస్తున్న బీజేపీని ఓడించాలని అన్నారు. ఈ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బీఆర్ఎస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టు ఉద్యోగుల ఫర్మెనేంట్ చేస్తామని, స్పష్టత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టులు మొట్టికాయలేసిన ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగులు 34 రోజులుగా, ఆశలు, అంగన్వాడీలు సమ్మెలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పోరాటాలు చేసిన సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు అశేష, ప్రజలందరూ బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీ, ఎంఐఎం పార్టీలకు వ్యతిరేకంగా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కే.లక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న, జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, గఫూర్, లక్ష్మి మహేందర్ పాల్గొన్నారు.

హస్తం శ్రేణుల్లో ఉత్సాహం..!

(మొదటి పేజీ తరువాయి)

అంశాలను ప్రస్తావించారు. జల్,జంగల్, జమీన్ నినాదంతో పోరాడిన గిరిజనులకు భూములపై హక్కులు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలోనూ సదర్మాట్ ఆనకట్టకు కాంగ్రెస్ ప్రభుత్వమే రూ.357కోట్లు మంజూరుచేసిందని కానీ ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర చోట నిర్మించడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తావించారు. వీటితో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీల అమలు, మహిళల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పడంతో సభా ప్రాంగణం చప్పట్లతో మారుమోగింది. నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడంతో యువత ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజున క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఉన్నప్పటికీ సభకు భారీ సంఖ్యలో జనాలు రావడం సంతోషంగా ఉందని ప్రియాంకగాంధీ చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు వేర్వేరు కాదని..ఈ మూడు పార్టీలు ఒక్కటేనని వాటిని నమ్మకూడదని సూచించారు.

వెల్లువెత్తిన జన సందోహం..!

ఉమ్మడి జిల్లాకు కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ వస్తున్నారని తెలియడంతో పట్టణం, పల్లెలు, గూడేలు, తండాలన్ని విజయభేరి సభల వైపు కదిలినట్లు కనిపించింది. వాహనాలు, కాలినడకన తండోపతండాలుగా తరలిరావడంతో సభా ప్రాంగణాలు జనసందోహంతో నిండిపోయాయి. సభలో కుర్చీలు నిండిపోవడంతో బయట కూడా అనేక మంది నిల్చొని ఆమె ప్రసంగాన్ని వీక్షించారు. ఖానాపూర్, ఆసిఫాబాద్‌లో నిర్వహించిన ఈ సభలకు వేలాదిగా జనాలు తరలిరావడంతో అభ్యర్థులతో పాటు ఆ పార్టీ ముఖ్య నాయకుల్లోనూ సంతోషం వెల్లువిరిసింది. ప్రియాంకగాంధీ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను విమర్శిస్తున్న సమయంలో చప్పట్లు కొడుతూ ఉత్సాహం ప్రదర్శించారు. సభలు విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణులు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై ధీమా వ్యక్తం చేయడం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు చిన్నం సత్యం, జహీర్, అమానుల్లాఖాన్ పాల్గొనగా.. ఆసిఫాబాద్ సభలో రాజురా ఎమ్మెల్యే సుభాష్ దోబే, కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్, మాజీ ఎంపీ రాజయ్య, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, జిల్లా నాయకులు గుండా శ్యామ్, మంగ, గణేష్ రాథోడ్, అనిల్‌గౌడ్, మునీర్, ఆసిఫ్, సిపిఐ నాయకులు బద్రి సత్యనారాయణ, భోగే ఉపేందర్, అల్లూరి లోకేష్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

ANNEXURE 43
(CHAPTER 3, PARA 3.8)
FORMATS C-1 TO C-3

Format C-1

(For candidate to publish in newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **VEDMA BHOJJU**
H.No.1-15, KALLURGUDA VILLAGE
GP GHANPUR, MANDAL. UTNOOR
DISTRICT. ADILABAD, TELANGANA STATE
PINCODE. 504311

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY (TELANGANA STATE)**

Name of Constituency : **006 - KHANAPUR (ST) ASSEMBLY CONSTITUENCY**

I **VEDMA BHOJJU**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending criminal cases			Details about cases of conviction of criminal offences	
	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.177/2018 pending	147,188,332,353,427,120-B, 307, 153-A IPC Sec 3 of PDPP Act	No	No
2	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr.No. 245/2017 pending	147, 188, 353, 427, 120-B, 307,153-A IPC Sec 3 of PDPP Act	No	No
3	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.246/2017 pending	147, 188, 353, 427, 120-B, 307,153-A IPC Sec 3 of PDPP Act	No	No
4	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.247/2017 pending	147, 448,427, 120-B, 188 IPC	No	No
5	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.249/2017 pending	457, 380, 307, 120-B IPC	No	No
6	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.252/2017 pending	457, 380,435, 120-B, 188 IPC	No	No
7	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.253/2017 pending	457, 380, 435, 120-B, 188 IPC	No	No
8	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.250/2017 pending	395, 398, 120-B, 188 IPC	No	No
9	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.251/2017 pending	447, 427, 120-B, 188 IPC	No	No
10	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.254/2017 pending	447, 427, 120-B, 188 IPC	No	No
11	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.255/2017 pending	395, 398, 120-B, 188 IPC	No	No
12	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.256/2017 pending	395, 398, 120-B, 188 IPC	No	No

మిగతా 4వ పేజీలో

మతోన్మాద బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ-నిర్మల్

మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ ఏర్పడిన ఈ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో మతోన్మాదం పెరిగిపోయిందన్నారు. మణిపూర్ రక్తసిక్తమైందన్నారు. ప్రజలు తినే తిండిపై ఆంక్షలు విధించారన్నారు. దేశంలోని వారికి వ్యతిరేకించిన మేధావులను హత్య చేశారన్నారు. హిందువుల మెజారిటీ ఓట్లు సంపాదించుకోవడం కోసం హిందు ఏక్త నినాదాన్ని జపిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రజల మధ్య విభేదాలు తీసుకొస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో బీజేపీని ఓడించాలని లౌకికవాదాన్ని బలపరచాలని, ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు డాకూర్ తిరుపతి, మండల నాయకులు క్లైమెంట్ వెస్లీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బరుకుంటా గంగారాం, చందుల సాయికిరణ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-తలమడుగు

కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజేందర్‌ను గెలిపించాలని జెడ్పీటీసీ గోక గణేష్ అన్నారు. ఆదివారం డోర్లి గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే, మంచి పథకాలు తెలంగాణ ప్రజలకు అందజేస్తామంటూ ప్రచారం చేస్తూ, ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, మాజీ సింగిల్ విండో చైర్మెన్ ప్రకాష్‌రావు, మాధవ్, ఝరి సర్పంచ్ రఘు, వెంకన్న యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజు, జగదీష్, రాకేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్**

నవతెలంగాణ-కుభీర్

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని పార్డి(బి) గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. దీంతో పాటు రైతులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సదుపాయం, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. దీంతో పాటు మరోసారి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు శేరి సురేష్, బాబు, లక్ష్మణ్, తుకారాం, నారాయణ, గణేష్, గంగయ్య, స్వామి, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ

3వ పేజీ తరువాయి

13	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.257/2017 pending	448, 427, 120-B, 188 IPC	No	No
14	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.258/2017 pending	427, 120-B, 188 IPC	No	No
15	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.259/2017 pending	395, 398, 427, 120-B, 188 IPC	No	No
16	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.260/2017 pending	395, 398, 120-B, 188 IPC	No	No
17	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.261/2017 pending	447, 427, 307,120-B, 188 IPC	No	No
18	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.262/2017 pending	395, 398, 427, 120-B, 188 IPC	No	No
19	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.263/2017 pending	395, 398,, 120-B, 188, 427 IPC	No	No
20	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.264/2017 pending	447, 448, 427,307, 120-B, 188 IPC	No	No
21	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.265/2017 pending	448, 427, 120-B, 188 IPC	No	No
22	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.266/2017 pending	395, 398, 120-B, 188, 427 IPC	No	No
23	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.267/2017 pending	447, 427, 435, 120-B, 188 IPC	No	No
24	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.268/2017 pending	147, 148, 120-B, 427, 395, 436 r/w 149 IPC	No	No
25	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.269/2017 pending	147, 148, 120-B, 427, r/w 149 IPC	No	No
26	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.270/2017 pending	147, 148, 427, 120-B, 188 r/w 149 IPC	No	No
27	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.271/2017 pending	147, 148, 427, 120-B, 188 r/w 149 IPC	No	No
28	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.272/2017 pending	147, 148, 427, 120-B, 188 r/w 149 IPC	No	No
29	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.273/2017 pending	147, 148, 427, 435, 120-B, 188 r/w 149 IPC	No	No
30	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.274/2017 pending	147, 427, 120-B, 435, 188 r/w 149 IPC	No	No
31	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.275/2017 pending	147, 427, 307, 120-B, 188 r/w 149 IPC	No	No

మిగతా 5వ పేజీలో

అంకోలిలో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

అదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామంలో ఆదివారం ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రూరల్ సీఐ సైదారావు ఎస్సై ముజాహిద్, క్యూఆర్టి స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్‌లో ప్రజలతో ఈ నెల 30న జరిగే ఎన్నికలలో ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీసు వ్యవస్థ నిమిషాలలో సమస్యను పూర్తిచేసేలా అన్ని రకాలుగా సంసిద్ధమై ఉండాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా ఎన్నికల నియమాలను ఎవరు కూడా అతిక్రమించకుండా ప్రశాంతంగా ఉంటూ ఎటువంటి గొడవలకు తావివ్వకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా రెచ్చగొట్టే మాటలను మాట్లాడిన, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా, కించపరిచే మాటలను మాట్లాడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ క్యూఆర్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మిత్రుని కుమార్తె వివాహనికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

చిన్ననాటి మిత్రుని కుమార్తె వివాహనికి ఆదివారం తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మంగళపెల్లి గంగాధర్ 8 సంవత్సరాల క్రితం మరణించారు. అతని పదో తరగతికి చెందిన 1995-96 బ్యాచ్ మిత్రులు అందరూ కలిసి గంగాధర్ కుమార్తె మంగళపల్లి మనీషా వివాహనికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తోడుగా ఉంటామని ధైర్యాన్ని అందించారు. తోటి మిత్రుని కుమార్తె వివాహనికి అండగా ఉండటం పట్ల గ్రామస్తులు, మండలవాసులు, అభినందనలు వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుచాడి శ్రీహరిరావుకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు ఈటెల శ్రీనివాస్, అట్ల రాంరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయ హస్తం హామీలను, 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ప్రతీ ఒక్క ఓటరును కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిరావుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈటెల శ్రీనివాస్, వొడ్నాల రాజేశ్వర్, అట్ల రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, అట్ల రవీందర్ రెడ్డి, సమ్మెట రవి, నగేష్ పాల్గొన్నారు.

4వ పేజీ తరువాయి

32	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.276/2017 pending	144, 147, 148, 427,436, 395, 120-B, 188 r/w 149 IPC	No	No
33	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.277/2017 pending	144, 147, 427, 436, 120-B, 188 r/w 149 IPC	No	No
34	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.278/2017 pending	144, 147,148, 427, 436, 395, 120-B, 188 r/w 149 IPC	No	No
35	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.279/2017 pending	120-B, 147, 148, 324, 307, 505 (2) r/w 34 IPC	No	No
36	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.281/2017 pending	147,148, 427, 436, 120-B, 188 r/w 149 IPC	No	No
37	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.283/2017 pending	147,148, 427, 436, 120-B, 188 r/w 149 IPC	No	No
38	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.284/2017 pending	147,148, 427, 436, 120-B, 188 r/w 149 IPC	No	No
39	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.285/2017 pending	147,148, 427, 120-B, 188 r/w 149 IPC	No	No
40	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.287/2017 pending	147,148,448, 427, 324, 436, 188 r/w 149 IPC	No	No
41	Junior First Class Magistrate Court Utnoor, Dist. Adilabad.	Cr. No.293/2017 pending	U/Sec : 147, 148, 447, 427, 120 (B) r/w 149	No	No
42	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.112/2017 pending	147, 148, 427, 447, 448, 120 (B) r/w 149 IPC	No	No
43	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.113/2017 pending	147, 148, 427, 435, 120 (B) r/w 149 IPC	No	No
44	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.38/2017 pending	147, 148, 427, 120 (B) r/w 149 IPC	No	No
45	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.39/2017 pending	147, 148, 427, 120 (B) r/w 149 IPC	No	No
46	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.40/2017 pending	147, 148, 427, 435, 120 (B) r/w 149 IPC	No	No
47	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.41/2017 Pending	147, 148, 435, 120 (B) r/w 149 IPC	No	No
48	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.42/2017 pending	147, 148, 448, 447, 120 (B) r/w 149 IPC	No	No
49	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.43/2017 pending	147, 148, 427, 120 (B) r/w 149 IPC	No	No
50	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.44/2017 pending	147, 148, 427, 435, 120 (B) r/w 149 IPC	No	No
51	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.45/2017 pending	147, 148, 427, 435, 395, 120 (B) r/w 149 IPC	No	No
52	Prl. Junior First Class Magistrate Court Asifabad	Cr. No.46/2017 pending	143,186, 188, 149 IPC	No	No

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- VEDMA BHOJJU
INDIAN NATIONAL CONGRESS
006-KHANAPUR (ST) ASSEMBLY CONSTITUENCY

శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-తలమడుగు

శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై ధనశ్రీ అన్నారు. ఆదివారం మండలంలోని రత్నాపూర్, పల్లి(కె), పల్లి(బి), లచ్చంపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ రోజున సెల్ ఫోన్‌తో పాటు ఇతరత్రా వస్తువులు, కేంద్రానికి తీసుకువెళ్లరాదన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి గొడవలు, డబ్బు, మద్యం చట్ట వ్యతిరేకంగా పాల్పడిన వారిపై ఎన్నికల నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజ్యాంగ పరంగా తమ ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా మెలగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే చట్టా పరంగా చర్యలు ఉంటాయన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరిగిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఫెన్సింగ్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేసి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చూడాలని బీఎల్‌ఓలను కోరారు. ఎస్సై వెంట రత్నాపూర్ సర్పంచ్ రాంబాయితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే రైతుల బతుకులు ఆగమే

- ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్



నవతెలంగాణ-సిరికొండ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల బతుకులు ఆగమవుతాయని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో లక్కంపూర్, తిమ్మాపూర్, రిమ్మా, చిమ్మన్ గుడి, పోచంపల్లి తదితర గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బీఆర్ఎస్‌తోనే ఆదివాసుల అభివృద్ధి జరిగిందని అన్నారు. ఆదివాసీ గూడెలను, గిరిజన తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి పథకాలు దేశంలో ఎక్కడ లేవని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేస్తున్న బీఆర్ఎస్‌ను మళ్లీ ఇంకోసారి గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్, బిక్కు, దినేష్, సునీల్, విఠల్, లస్మన్న పాల్గొన్నారు.

ప్రపంచ కప్ కోసం సర్వమత ప్రార్థనలు

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

వరల్డ్ కప్‌లో భారత క్రికెట్ జట్టు విజయం సాధించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానులు పూజలు, ప్రార్థనలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు ఆదివారం నిర్వహించారు. ఇండియా జట్టు ఉత్తమ ప్రదర్శన కనబరుస్తుందని ఆస్ట్రేలియాపై విజయం సాధిస్తుందని గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మత పెద్దలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం నవంబర్ 20, 2023

మద్యం సీసాలు స్వాధీనం



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ పట్టణంలోని తిరందాజ్ కాలనీలో ఒండిరే ఉమజి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. సిబ్బందితో కలిసి ఆదివారం తనిఖీ చేయగా యునైటెడ్ గోల్డ్ విస్కీ క్వార్టర్ బాటిల్లు 14 లభ్యమయ్యాయని, ఈ మేరకు సీసాలను స్వాధీనం చేసుకుని నింధితుడిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై కిషన్ పాల్గొన్నారు.

కార్మిక సంఘాలకు బీఆర్ఎస్‌తోనే గుర్తింపు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ ప్రభుత్వ హయాంలో గత పది సంవత్సరాల్లో కార్మిక సంఘాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా గుర్తింపు ఇచ్చామని జిల్లా పరిషత్ చైర్పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో కార్మికులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక సంఘాలు, కార్మికులను ప్రభుత్వం ఎంతగానో గుర్తించిందన్నారు. దీనికి నిదర్శనమే అన్ని కార్మిక సంఘాలకు కూడా కమ్యూనిటీ హాల్ నిర్మించిందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపినందుకు కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగేల నాగేశ్వర్ రావు, ఎంపీపీ మల్లిఖార్జున్, సింగల్ విండో చైర్మెన్ అలిబిన్ అహ్మద్, నాయకురాలు మర్సకోల సరస్వతి, అహ్మద్, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు బాలకిషన్, దూడల అశోక్, కమలాకర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని పాత కన్యపెల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆదె వసంత్‌రావు ఆధ్వర్యంలో గడపగడపకు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదె వసంతరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేసిందని అన్నారు. ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిపూర్ నియోజకవర్గము నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేరు కోనప్పను అత్యధిక మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోలోని పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఆయన వెంట టీఆర్ఎస్ మండలస్థాయి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పార్టీల ప్రచారం రద్దు చేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న పార్టీల ప్రచారం రద్దు చేయాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాడి దీపక్ కోరారు. ఈ మేరకు సిర్పూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేయనున్నట్టు ఆదివారం తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం తమకు ఈ నెల గుర్తును కేటాయించారన్నారు. ప్రచార రధాలు, లౌడ్ స్పీకర్లు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే తమకు సమయం సరిపోవడం లేదని, ఇతర పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఇప్పటికే ముమ్మరంగా నిర్వహిస్తున్నారని వాపోయారు. దీంతో తాము ప్రచారంలో వెనుక బడిపోతున్నామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి



నవతెలంగాణ-నిర్మల్

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపూర్‌తో పాటు పట్టణంలోని గొల్లపేట్ పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు మాయమాటలు చెప్పి ప్రజలు మభ్యపెడుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజలు వారికి జ్ఞాపకం వస్తారని ఎద్దేవా చేశారు. ఓటు వేసి ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసానిచ్చారు. అనంతరం పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకే జేఏసీ ఏర్పాటు



వర్గీకరణను అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్న జేఏసీ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకే జేఏసీని ఏర్పాటు చేసినట్టు మాల సంక్షేమ సంఘం నాయకులు అల్లూరి భూమన్న తెలిపారు. ఆదివారం అంబేద్కర్ భవనంలో ఆయా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేఏసీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా అల్లూరి భూమన్న, అధికార ప్రతినిధిగా రత్నజాడే ప్రజ్ఞాకుమార్, కోకన్వీనర్లుగా శోభతాయి తుల్లపూరే, రాజారెడ్డి, దుర్గే నారాయణ, ప్రశాంత్, బాబాసాహెబ్ కాంబ్లే, కుర్మే లక్ష్మణ్, భాస్కర్, శశికాంత్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అల్లూరి భూమన్న మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణకు అవసరమైతే చట్ట సవరణ చేస్తామని ప్రకటించడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగ హోదాలో ఉండి రెండు వర్గాల మధ్య వైశామ్యలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 28 రాజ్యాంగ దినోత్సవ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలలు, మాదిగఉప కులాలల, అనుబంధ కులాలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

భవిష్యత్తులో రాణించేలా.. మరిన్ని శిక్షణలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహిళలు, యువతులకు స్వయం ఉపాధితో ఆయా రంగాల్లో రాణించేలా భవిష్యత్తులో మరిన్నీ శిక్షణాలు అందిస్తామని సాయివైకుంఠ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ అన్నారు. ఆదివారం ద్వారకనగర్‌లోని యోగ భవన్‌లో ట్రస్టు ఆధ్వర్యంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గంలో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్లను అందించారు. ఈ సందర్భంగా రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి ఆర్థికంగా ఉండాలనే ఉద్యేశంతో ట్రస్టు తరఫున ఉచితంగా శిక్షణలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గంతో పాటు ఇతర రంగాల్లో రాణించేలా శిక్షణలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ఉన్న వృత్తి నైపుణ్యాల గురించి తెలుసుకుంటూ దానికి అనుగుణంగా తరగతులను ప్రారంభిస్తామన్నారు. ట్రస్టు ద్వారా అందించే శిక్షాణలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నవీన్ యాదవ్, శ్రీనివాస్, మేకల రవికాంత్ యాదవ్, శిక్షకులు పాల్గొన్నారు.

సంజీవ్ రెడ్డికి మద్దతుగా ఉంటాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారిని కాకుండా అమెరికా నుంచి వచ్చిన వ్యక్తి ఆ పార్టీ టికెట్ ఇచ్చిందని, దీన్ని తప్పుబట్టుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న సంజీవ్‌రెడ్డికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎంబీటీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమూద్ అన్నారు. ఆదివారం సీఆర్ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో మద్దతు పత్రాన్ని సంజీవరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నాయకుడు సీఆర్ఆర్ మైనార్టీల కోసం ఎంతో చేశారని గుర్తు చేశారు. ఆయన వారసుడిగా కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికి పార్టీ వేరే వ్యక్తికి టికెట్టు ఇచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో సంజీవ్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ పరంగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసాన్ని తెలియజేస్తామన్నారు.

పురుగులమందు తాగి యువతి ఆత్మహత్య



నవతెలంగాణ-సిరికొండ

పురుగులమందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన శీతల్ (18)అనే యువతి గత కొంత కాలంగా పచ్చ కామెర్ల వ్యాధితో బాధపడుతోంది. ఈ మధ్య వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో, ఉదయం బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి, పురుగులమందు తాగింది. ఇంటికి వచ్చి వాంతులు చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రియాంక గాంధీ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జన్నారం

కాంగ్రెస్ అగ్రనేత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సభ (ఖానాపూర్)కు మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ప్రధాన కార్యదర్శి మాణిక్యం మాజీ ప్రధాన కార్యదర్శి, ఫసియుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జుకు మద్దతుగా ఖానాపూర్‌లో నిర్వహిస్తున్న సభలో ప్రియాంక గాంధీ కాంగ్రెస్ మేనిఫెస్టోపై స్పష్టంగా ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములు తప్పకుండా అమలు చేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన విధంగానే గ్యారంటి పథకాలు అమలు చేస్తామన్నారు. ప్రియాంక గాంధీ సభకు ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు, భారీగా తరలి వెళ్లారు.

బీఆర్ఎస్‌లో పలువురు కాంగ్రెస్ కార్యకర్తల చేరిక



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక శేషపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థి బాల్క సుమన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, చెన్నూరులో చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని బాల్క సుమన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, పట్టణ ఇన్‌ఛార్జి గాండ్ల సమ్మయ్య, నాయకులు అందుగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

కాంగ్రెస్‌లో చేరిన లక్షెట్టిపేట మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాహిద్ అలీ శనివారం మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ్ సాగర్ రావు గత పది సంవత్సరాలుగా అధికారంలో లేకున్నా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఒక వేల అధికారం కట్టబెడితే మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసి ప్రజలకు పెరుగైన సేవలు అందిస్తారని నమ్మకంతో పార్టీలో చేచారన్నారు. పదవీ, డబ్బులు సంపాదన ముఖ్యం కాదని భావించే వ్యక్తి ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపల్లిలో ఓయూ జేఏసీ ప్రచారం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లిలో ఓయూ జేఏసీ నాయకులు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అవినీతి, నిరుద్యోగం పెరిగిందన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఉద్యోగాలు లేక రోడ్ల మీద తిరుగుతున్నారని, పరీక్ష ప్రశ్న పత్రాలను లీకేజీతో యువత భవిష్యత్ ప్రశ్నర్థాకంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంతో ఓయూ జేఏసీ పని చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సహకరించి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు గణేష్, కబీర్‌దాస్, విష్ణు, లోకేష్, కాంగ్రెస్ నాయకులు రేషవేని బాపు, ధారవేని రాజయ్య, మైధం రమేష్, రాజు, షారుఖాన్, వెంకటేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు

నవతెలంగాణ-దండేపల్లి

రాబోయే ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావ్ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని లక్ష్మీకాంతపూర్, పెద్దపేట, ద్వారక, ధర్మరావుపేట, కొండాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం కొరకు వచ్చిన ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆయన ప్రసంగాన్ని విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి మంచిర్యాల అభివృద్ధిలో పాలుపంచుకోలేదని విమర్శించారు. తాను గెలిస్తే నియోజకవర్గానికి పరిశ్రమలు తెప్పించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అధికారంలో లేకపోయినా పది సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ఉంటున్నారని ఒక్క అవకాశం ఇచ్చి తనని గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసం చేసిన వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-జన్నారం

గత పది సంవత్సరాల నుంచి గల్ఫ్ కార్మికులకు సంక్షేమనిధి కేటాయిస్తామని చెప్పి కల్లిబొల్లి మాటలతో నమ్మించి గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం ఇటూ కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షలు కూడా కార్మికులకు ఏం చేయలేదని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లేడ భూమన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు గల్ఫ్ కార్మికులు ఎన్ని రకాల పోరాటాలు చేసినప్పటికీ గల్ఫ్ బోర్డు అనే నినాదమే తన నోటి నుంచి రాలేకపోయిందన్నారు. ఎన్నోసార్లు తమదైన శైలిలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కలిసి మా గోసలు విన్నవించుకున్నప్పుడు వారు ఆ విషయాన్ని అసెంబ్లీలో తలెత్తినప్పుడు, కూడా గల్ఫ్ కార్మికుల బాధలు కనిపించలేవా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి గల్ఫ్ బాధితులు అంటూ గల్ఫ్ కార్మికులకు న్యాయం చేస్తామంటూ చెప్పడం ఎంతవరకు సమజసం అన్నారు. మీ మాటలు వినే రోజులు పోయినాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో 16 వేలకుపైగా గల్ఫ్ కార్మికులు ఉన్నారని దాదాపు 30 వేలకుకు పైగా గల్ఫ్ కార్మికుల ఓట్లు ఉన్నాయన్నరు. అలగే తెలంగాణ వ్యాప్తంగా పదిహేను లక్షల కార్మికులు ఉన్నారని, ఓటు ద్వారా మా సత్తా చూపెడతామన్నరు. అంతేకాకుండా గల్ఫ్ కార్మికులు నుంచి ఒకరు ఎన్నికల బరిలో ఉన్న విషయం ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అమరకొండ తిరుపతి, రాష్ట్ర ప్రధాకార్యదర్శి మల్లికార్జున్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సెపురి గోపాల్, రాష్ట్ర నాయకులూ హస్సన్, మండల నాయకులు అంజన్న, రమేశ్, రఫిక్, మహేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు

బీఎస్పీని గెలిపిస్తేనే బడుగుల అభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్పీ అభ్యర్థి బన్సీలాల్ రాథోడ్

నవతెలంగాణ-జన్నారం

బీఎస్పీని గెలిపిస్తే నే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు బడుగు బలహీన వర్గాల అభివద్ధి చెందుతారని, ప్రతి కుటుంబానికి 15 లక్షల వరకు నూరేళ్ల ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేస్తామని ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బన్సీలాల్ రాథోడ్ అన్నారు. ఆదివారం మండలంలోని, లింగయ్య పల్లె ఇప్పలపల్లి, తాళ్లపల్లి, గూడెం, బాదంపెల్లి, చింతగూడ, కలమడుగు, మురిమడుగు, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పలువురు ఇతర పార్టీల నాయకులు బీఎస్పీలో చేరారు వారికి బలిసిలాల్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పేదలకు ఉచిత విద్య వైద్యాన్ని అందిస్తామన్నారు. భీమ్ రక్షా కేంద్రాల ద్వారా వృద్ధులకు హాస్టల్లు, ఆహారం ఉచిత వైద్యం అందిస్తామన్నారు. రక్ష కేంద్రాల ద్వారా వికలాంగులకు ఒంటరి మహిళలకు తోడ్పాటున అందిస్తామన్నారు. భూమిలేని ప్రతి నిరుపేదకు ఎకరం భూమి అందిస్తామన్నారు. ఆ భూమిని మహిళల పేరిట పట్టా చేస్తామన్నారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అటు పెళ్లి.. ఇటు మ్యాచ్

- వివాహ వేడుకల్లో.. క్రికెట్ మ్యాచ్ ప్లే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ కప్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ఇండియా-ఆస్ట్రేలియా మధ్య ఆదివారం యావత్ ప్రపంచం వీక్షించింది. ఆదివారం ఓ పెళ్లిలో క్రికెట్ అభిమానులను నిరాశకు గురికాకుండా ఉండేలా మ్యాచ్‌ను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రీ వెడ్డింగ్ షూట్ స్క్రిన్‌లో క్రికెట్ మ్యాచ్ ప్లే చేశారు. దీంతో పెళ్లికి వచ్చిన అతిథులు అటు మ్యాచ్..ఇటు పెళ్లి వేడుకను వీక్షించారు.


నలుగురు జూదరులు అరెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని దోబి కాలనీ, దస్నాపూర్ ఏరియాలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ సాయినాథ్ సిబ్బందితో ఆదివారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,420 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. వారిపై మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయనున్నట్టు ఆయన తెలిపారు. పట్టణంలో ఎక్కడైన పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు.

ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

- భగవాన్‌పూర్ గ్రామస్తుల సంచలన నిర్ణయం
- మా ఊరికి రావద్దని ఫ్లెక్సీ ఏర్పాటు



గ్రామానికి రావద్దని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

నవతెలంగాణ- తాంసి

ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారారు. అయిన తమ సమస్యలు తీరడం లేదు. దశాబ్దాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా మా బతుకులు ఆగిపోయాయి. నడక దారి లేక వాగుపై ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ నరకం అనుభవిస్తున్నారు. ఇక ఇలాగైతే కుదరదు సర్కార్‌తో తాడోపేడో తేల్చుకోవాల్సిందే అంటూ కఠిన నిర్ణయం తీసుకున్నారు భీంపూర్ మండలంలోని భగవాన్‌పూర్ గ్రామస్తులు. ఎన్నికల్లో ఏ నాయకుడు తమ గ్రామానికి ఓటు అడిగేందుకు అడుగు పెట్టవద్దని హెచ్చరిస్తూ పొలిమేరలో ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేశారు. తమ సమస్యలు పరిష్కరించే ధైర్యం ఉంటేనే గ్రామానికి రావాలంటున్నారు. ఎన్నికలను బహిష్కరిస్తున్నామని, ఓట్ల కోసం తమ గ్రామం వైపు రావద్దని నాయకులకు హెచ్చరికలు చేస్తున్నారు. గిరిజన గ్రామమైన భగన్‌పూర్‌కు అర్లి-టి నుంచి సుమారు 5 కిలో మీటర్ల రాళు రప్పలతో నడవాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే మందపల్లి సమీపంలో వాగు దాటలి. వర్షాలు కురిస్తే వాగు ఉధృతికి వారు దాటలేకపోతున్నారు. ఇదే విషయమై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజాప్రతినిధులు తమ గ్రామానికి వచ్చి మాయమాటలు చెప్పి వెళ్లిపోతున్నారే తప్ప మా ప్రధాన సమస్య రహదారి నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం కూడా అందించారు. సమస్యను పరిష్కరించేలా స్పష్టమైన హామీ ఇచ్చిన తరువాతనే నాయకులు, అధికారులు వస్తే తప్ప పోలింగ్‌లో పాల్గొనేది లేదని తీర్మాణం చేశారు. వారి ఐక్యతకు చుట్టూ పక్కల గ్రామస్తులు కూడా అభినందనలు తెలుపుతున్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన భగవాన్‌పూర్ గ్రామస్తులు (ఫైల్ ఫోటో)

ఎంపీ నిధులు వాడుకున్న నాయకున్ని నమ్ముతారా..?

- బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్

నవతెలంగాణ-తాంసి

గ్రామాల అభివృద్ధికి కేటాయించిన ఎంపీ నిధులను తన సొంత అవసరాలకు వాడుకున్న సోయం బాపురావును ప్రజలు ఎలా నమ్ముతారని బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం బీంపూర్ మండలంలోని గుంజాల, బీంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పర్యటించారు. గుంజాల గ్రామంలో కొల్లం గిరిజన తెగకు చెందిన గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు సోయం బాబురావుపై ఉన్న నమ్మకంతో గతంలో ఎంపీగా గెలిపించారన్నారు. నియోజకవర్గ ప్రజలు, గిరిజనులకు ఆయన చేసిందేమి లేదన్నారు. పదవుల కోసం గిరిజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మళ్లీ మోసం చేయడానికి మరోసారి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్నారని, గిరిజనులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే చుట్టంచూపుగా వచ్చే నాయకున్ని ఎన్నుకుంటారో.. లేక ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ పథకాలను అందించే నాయకున్ని ఎన్నుకుంటారో ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే వృధా అవుతుందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో మీ ముందుకు వస్తుందని, ఆ పార్టీని నమ్మవద్దన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసిన డాక్టర్ వన్నెల అశోక్ లాంటి వ్యక్తికి టికెట్ కేటాయించిన తర్వాత బి ఫామ్ ఇవ్వలేదంటే కాంగ్రెస్ ఎలాంటిదో అర్థం చేసుకోవాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్‌కు చెందిన యువకులు, సీనియర్ నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి అనిల్ జాదవ్, డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజారెడ్డి, వన్నెల అశోక్‌తో కలిసి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత పైకు, లింబజీ, కన్వీనర్ నాగయ్య, ఎంపీపీ రత్నా ప్రభసంతోష్, జెడ్పీటీసీ సుధాకర్, నాయకులు అనిల్, భోను, కాంతరావ్, లస్మన్న పాల్గొన్నారు.

తలమడుగు : బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ గెలుపు కోసం మండలంలోని కోసాయి, ఉమ్రి, దేగాం, పల్సి-కే, పల్సి-బి, తండా గ్రామాలల్లో ఆదివారం ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి డా.ఎల్చల దత్తాత్రేయ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థి తరపున ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల్లో అనిల్ జాదవ్‌కు మద్దతు లబిస్తుందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. 6 నుండి 10 శాతం రిజార్వేషన్ పెంచారని గుర్తు చేశారు. కారు గుర్తుకే ఓటు వేసి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ ప్రధాన కార్యదర్శి మల్లెల స్వామి, ఉపాధ్యక్షుడు సందీప్, ప్రశాంత్, పాండు జాదవ్, సంతోష్, రమేష్, వంశీ పాల్గొన్నారు.



హామీలు విస్మరించిన బీఆర్ఎస్



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అధికారంలోకి రాకముందు హామీలిచ్చి విస్మరించిన బీఆర్ఎస్‌కు ఓటేసీ మళ్లీ మోసపోవద్దని ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మావల మండలంలోని బట్టిసావర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో గ్రామస్తులు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం, ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయాలనే తన సంకల్పమే అమెరికా నుండి ఇక్కడకు రప్పించిందన్నారు. పదిహేను ఏండ్ల పాటు పాలించిన జోగురామన్న ఏం చేశారని ప్రశ్నించారు. ఎంతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని ప్రశ్నించారు. కేవలం తన స్వార్థం చూసుకున్నారే తప్పా ప్రజల సంక్షేమం, అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. జోగు రామన్న, పాయల్ శంకర్ ఇద్దరు ఒక్కటేనని, వాళ్లకు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలను ప్రజలకు వివరించారు. చేతి గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మెన్ ముడుపు దామోదర్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఐనేని సంతోష్‌రావు, నాగర్కర్ శంకర్, తిరుమల్ రెడ్డి, గణపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, పెంటన్న, స్వామి, దర్శనాల చంటి, ప్రభాకర్, గంగారెడ్డి, రాజు, వదూద్ ఉన్నారు.



బజ్జీలు వేస్తూ.. కూరగాయలు అమ్ముతూ..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేస్తు ఓటర్లను తమ వైపు ఆకర్షితులు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డి సతీమణి సాయి మౌనారెడ్డి ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్, భాగ్యనగర్, జైజవాన్ నగర్‌లో శ్రేణులతో కలిసి తన భర్తకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. కూరగాయలు తూకం వేస్తూ, బజ్జీలు వేస్తూ తనదైన శైలిలో ప్రచారంలో చురుగ్గ ముందుకు సాగుతున్నారు. ఆమె వెంట ముడుపు నళినీ రెడ్డి, రహీం, జుబేదా, లత, ప్రమీల, స్వప్న, శరణ్య, అఖిల్ రెడ్డి, ఓసావర్ సురేష్, అశోక్, విశాల్ ఉన్నారు.

జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నితిన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సెలవుపై వెళ్తున్న జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు గణేష్ బాపురావ్ పాటిల్ స్థానంలో నితిన్ కే పాటిల్‌ను ఎన్నికల కమిషన్ నియమించింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని పెన్ గంగా గెస్ట్ హౌస్‌లో నూతన సాధారణ పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసిన స్వాగతం పలికారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

